# కేసీఆరే సీఎం కావాలి

- గులాబీ జెండా మళ్లీ ఎగరాలి
- సభకు వచ్చిన ప్రజల అభిప్రాయం

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ఇచ్చోడ, నవంబర్ 16 : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం. నా లాంటి దివ్యాంగులకు రూ.4 వేల పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్న దేవుడు కేసీఆర్. ఆ పింఛన్‌తోనే జీవనం కొనసాగిస్తున్నా. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే నా లాంటి వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుంది. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రూ.6 వేల పింఛన్ పెంచడం సంతోషంగా ఉంది. మళ్లీ సీఎం కేసీఆర్ సారు రావాలి.

- సంజీవ్, లక్ష్మీంపూర్(కే), సిరికొండ మండలం

### కేసీఆర్ పాలన అద్భుతం



ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణకు అన్యాయం చేసింర్రు. రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ పదేండ్ల పాలన అద్భుతం. పక్క రాష్ట్రాలు కూడా మనకెళ్లే చూసెటట్టు అభివృద్ధి చేసిండు. మహారాష్ట్ర ప్రజలు కూడా తెలంగాణలో కలవాలని కోరుకుంటున్నారు. దేశంలో ఎక్కడా లేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయి. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. అప్పుడే అభివృద్ధి కొనసాగుతుంది.

- ఎస్ వసంత్‌రావ్, రాజురా, నేరడిగొండ మండలం

### సీఎం కేసీఆర్ సారే రావాలి



గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మళ్లీ సీఎం కేసీఆర్ సారే రావాలి. ఎవరి మాటలను మేము నమ్మలేము. మా గ్రామంలో తెలంగాణ ఏర్పడిన తర్వాత గ్రామాభివృద్ధి చాలా జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే పల్లెలు మరింత అభివృద్ధి చెందుతాయి.

- జీ నందకిశోర్, జల్దా, ఇచ్చోడ మండలం

### పథకాలు ఆకర్షణీయంగా ఉన్నాయి



తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సూపర్. నా లాంటి వితంతువులకు కేసీఆర్ సార్ వచ్చిన తర్వాత నెలనెల రూ.2016 పింఛన్ అందిస్తున్నారు. దీంతో పాటు షాదీముబారక్, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్, దళితబంధు, బీసీ బంధువు పథకాలు ప్రవేశపెట్టారు. బోథ్ అభివృద్ధి చెందాలంటేనే జాదవ్ అనిల్ అన్న ఎమ్మెల్యేగా గెలుపొందాలి.

- కందపు చంద్రమ్మ, కప్పర్ల, తాంసి

### కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తామనడం సంతోషకరం



కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తానని చెప్పడం చాలా సంతోషకరం. నాకు ఐదెకరాల భూమి ఉంది. మాది పోడు పట్టాల కింద మరో ఐదెకరాల భూమి చేసి ఇచ్చారు. దీంతో పాటు రైతుబంధు కేసీఆర్ ప్రభుత్వం అందిస్తుంది. కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తే తమ ప్రాంతంలో సస్యశామలంగా ఉంటుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ఎందుకంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది.

- కే మారుతి, గుండివాగు, ఇచ్చోడ మండలం



ఇచ్చోడ: బీఆర్ఎస్ సభకు వస్తున్న ప్రజలు



బీఆర్ఎస్ సభకు వస్తున్న బోథ్ వాసులు

# బోథ్‌ను రెవెన్యూ డివిజన్ చేస్తాం

- ఇచ్చోడలో ప్రజా ఆశీర్వాద సభ
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

ఇచ్చోడ, నవంబర్ 16 : బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపిస్తే నెల రోజుల్లోనే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన గల మైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన హాజరై మాట్లాడారు. బోథ్‌లో ప్రభుత్వ కళాశాల, కోల్డ్‌స్టోర్ నిర్మిస్తామన్నారు. అలాగే కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తే బోథ్ నియోజకవర్గం సస్యశామలం అవుతుందన్నారు. రైతుబంధు దండగ అని కాంగ్రెస్ నాయకులు అంటున్నారన్నారు. రైతులకు రైతుబంధు, 24 గంటల కరెంట్ ఉండాలంటే బోథ్ అభ్యర్థి జాదవ్ అనిల్‌ను గెలిపించుకోవాలన్నారు. అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ధరణిలో భూముంటేనే రైతుబంధు వస్తుందన్నారు. కళాకారులు మధుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించిన పాటలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నృత్యాలు చేశారు. ఈ సభకు బోథ్ డివిజన్‌లోని తాంసి, తలమడుగు, సిరికొండ, గుడిహత్నూర్, నేరడిగొండ, సోనాల, ఇచ్చోడ మండలాల నుంచి సభకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.



ఇచ్చోడ: ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే అభ్యర్థి జాదవ్ అనిల్

### కేసీఆర్ నోట.. ముక్రా మాట..

ఇచ్చోడ మండలంలోని ముక్రా(కే) సర్పంచ్ మీనాక్షిని సీఎం కేసీఆర్ ప్రశంసించారు. మహిళ సర్పంచ్ ఉండి గ్రామ పంచాయతీని ప్రభుత్వ పథకాలతోనే దేశంలోనే ఆదర్శంగా నిలిపిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నగేశ్, ఎమ్మెల్సీ దండె విఠల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీపీ ప్రీతమ్‌రెడ్డి, సర్పంచ్ సునీత, బీఆర్ఎస్ నాయకులు వన్నెల అశోక్, గాడ్గె సుభాష్, కృష్ణకుమార్, పాండు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

బోథ్, నవంబర్ 16 : బోథ్ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై జడ్పీటీసీ ఆర్ సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చోడ ప్రజాశీర్వాద సభలో సీఎం రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షణీయమన్నారు. వీటితో పాటు బోథ్‌ను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని, మినీ స్టేడియం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని విన్నవించామన్నారు.

# సీఎం కేసీఆర్ సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

తాంసి, నవంబర్ 16 : ఇచ్చోడలో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తాంసి, తలమడుగు మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జడ్పీటీసీ తాటిపల్లి రాజు, ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖారఘు, సర్పంచ్‌లు స్వప్నా రత్నప్రకాశ్, సదానందం, వెంకన్న, తూర్పుబాయి యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి నర్సింగ్, కుంట సరిత–కేశవ్ రెడ్డి, మునేశ్వర్ భరత్, ఎంపీటీసీ అశోక్, బీఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, మేకల రవికాంత్, ఆనంద్, కీర్తి అరుణ్‌కుమార్, కల్యాణ్, నరోత్తం, ప్రసాద్, అశోక్, మహేందర్, దేవేందర్, సిరిగిరి లక్ష్మీపతి, విలాస్, కిరణ్‌కుమార్, మల్లయ్య, చంద్రయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ధనుంజయ్, డీలర్ రమేశ్, కార్యకర్తలు తరలివెళ్లారు.



తాంసి: సీఎం సభకు బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

### భీంపూర్ మండలం నుంచి

భీంపూర్, నవంబర్ 16 : ఇచ్చోడలో నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భీంపూర్ మండలంలోని కరంజి(టీ), గుబిడి, ధనోరా, తాంసి(కే), అంతర్గాం సహా అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు వాహనాలు ,బస్సులలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, ఎంపీపీ రత్నప్రభ, జడ్పీటీసీ సుధాకర్, వైస్ఎంపీపీ గడ్డం లస్మన్న, నాయకులు నరేందర్‌యాదవ్, ఆకటి నరేందర్‌రెడ్డి , రెడ్డి రమేశ్, ఎం కల్యాణ్‌యాదవ్, అనిల్, కపిల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు, కార్యకర్తలు బయలు దేరారు.

సోనాల,నవంబర్ 16 : ఇచ్చోడలో నిర్వహించే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు సోనాల మండల ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. బైకులు, ఆటోలు, జీపులో ర్యాలీగా వెళ్లారు.



సోనాల: సీఎం సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు